ప్రజాశక్తి

శనివారం 27 జనవరి 2024 8 పేజీలు



ప్రకాశం



బాపట్ల



- 277 రెవెన్యూ గ్రామాలలో
- భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం
- అత్యాధునిక పద్ధతులలో
- సమగ్ర రీ సర్వే

స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో

అభివృద్ధి వైపు అడుగులు

కలెక్టర్ రంజిత్‌బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

దేశ స్వాతంత్ర్యం కోసం త్యాగాలు చేసిన అమరవీరులు, స్వాతంత్ర సమరయోధులను స్ఫూర్తిగా తీసుకుని అభివద్ధి వైపు అడుగులు వేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా తెలిపారు. 75వ భారత గణతంత్ర దినోత్సవం కలెక్టరేట్ ఆవరణలోని పోలీస్ కవాతు మైదానంలో శుక్రవారం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా అభివద్ధిని చాటుతూ సాగిన శకటాల ప్రదర్శన అలరించింది. దేశభక్తిని చాటుతూ సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టేలా చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. జాతీయ గీతం రూపకర్త పింగళి వెంకయ్య ముని మనవడు సాయి పరుశురాం, అమర జవాన్ జస్వంత్‌రెడ్డి తల్లి వెంకటేశ్వరమ్మలను జిల్లా కలెక్టర్ ఘనంగా ▶ 2లో



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ రంజిత్‌బాషా

త్యాగధనుల స్ఫూర్తితో ప్రకాశిద్దాం..



కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

త్యాగధనుల స్ఫూర్తితో ప్రకాశం జిల్లాను మరింత అభివృద్ధి చేస్తామని కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ పేర్కొన్నారు. అందరి సహకారంతో జిల్లా సర్వతోముఖాభివద్ధికి పలు సంక్షేమ, అభివద్ధి కార్యక్రమాలు దిగ్విజయంగా అమలు జరుతున్నామని తెలిపారు. దేశ 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా శుక్రవారం ఒంగోలు పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో కలెక్టర్ ఏఎస్.దినేష్‌కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జిల్లా ఎస్‌పి మలికా గర్గ్‌తో కలిసి కలెక్టర్ పోలీసుల గౌరవవందనాన్ని స్వీకకరించారు. ఈ సందర్భంగా వేడుకలలో పాల్గొన్న ప్రజలను ఉద్దేశించి కలెక్టర్ ఏఎస్. దినేష్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని 719 గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా పారదర్శకతతో కూడిన సుపరిపాలన అందించడం జరుగుతుందన్నారు. జిల్లాస్థాయి స్పందన కార్యక్రమంతో పాటు, నియోజక, మండల స్థాయిలో స్పందన కార్యక్రమాలను నిర్వహిస్తూ వివిధ సమస్యలపై ప్రజల నుండి అందిన వినతులను సత్వరమే పరిష్కరించేలా ▶ 2లో



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

రాజ్యాంగాన్ని కాపాడుకుందాం..

- ఎస్‌కెఎం, కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ
- అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేత



ఒంగోలులో బైక్ ర్యాలీలో పాల్గొన్న నాయకులు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రానున్న సార్వత్రిక ఎన్నికలలో కేంద్రంలోని బిజెపిని ఓడించడం ద్వారా మాత్రమే భారత రాజ్యాంగాన్ని కాపాడుకోగలమని పలువురు వక్తలు తెలిపారు. కేంద్రంలో రైతాంగ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బిజెపి పాలనకు వ్యతిరేకంగా సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శుక్రవారం బైక్, ట్రాక్టర్ ర్యాలీని ఒంగోలులో నిర్వహించారు. సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు, ఏపీ రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు గుజ్జుల ఈశ్వరయ్య, పాల్గొన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు మాట్లాడుతూ మతోన్మాద బిజెపిని గద్దె దించడమే లక్ష్యంగా రిపబ్లిక్ డే నాడు దేశవ్యాప్తంగా 640 జిల్లాల కేంద్రాలలో నిరసన ర్యాలీలు నిర్వహిస్తున్నామన్నారు. మరో మారు బిజెపి అధికారంలోకి వస్తే దేశం అధోగతి పాలవుతుందన్నారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలందరి పైనా ఉందన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో బిజెపి, ఆ పార్టీకి మద్దతిస్తున్న పార్టీలను చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ మతోన్మాద బిజెపి తొమ్మిది సంవత్సరాల పాలనలో దేశంలో రాజ్యాంగానికి పెనుముప్పు వాటిలిందన్నారు. మోడీ, షాలు దేశ ప్రజల కోసం కాకుండా కేవలం కొద్ది మంది కార్పొరేట్ శక్తుల కోసం పనిచేస్తున్నారన్నారు. దేశ సంపదలో అంబానీ, అదానీ వంటి కార్పోరేట్లకు దోచిపెడుతున్నారన్నారు. 9 సంవత్సరాల కాలంలో అదానీ ఆస్తులు 146 శాతం పెరిగాయన్నారు. ప్రపంచంలోనే అత్యంత ధనవంతులలో రెండో స్థానంలో నిలిచారన్నారు. అదే సమయంలో దేశంలోని రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. యువతకు ఉద్యోగాలు లేక నానా ఇబ్బందులు పడుతున్నారని ▶ 2లో

బాలినేని, మాగుంట భేటీ

- అన్ని ప్రయత్నాలు చేస్తున్నానన్న మాజీ మంత్రి
- పాలకపక్షంలో ఉత్కంఠ చర్చ



ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ఎంపీ మాగుంటతో ఆయన నివాసంలో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి శుక్రవారం మధ్యాహ్నం భేటీ అయ్యారు. రెండు గంటలకు పైగా ఇద్దరి నడుమ భేటీ నడిచింది. వీరిద్దరి భేటీ పాలకపక్షంలో తీవ్ర చర్చకు తావిచ్చింది. ఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డికి వైసిపి అధిష్టానం టిక్కెట్ లేదని తేల్చిన నేపథ్యంలో ఈ భేటీ అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది. వాస్తవానికి మాగుంటకు టిక్కెట్టు కోసం అన్ని విధాలా ప్రయత్నాలు చేస్తున్నారు. చాలాకాలం నుంచే ఆయన ఒంగోలులో తాను, మాగుంట పోటీ చేస్తామని ప్రకటించారు. బాలినేని పుట్టినరోజు వేడుకల్లోనూ ఇదే విషయం చెప్పారు. అందుకు తగ్గట్టుగానే బాలినేని ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. సిఎం జగన్‌తో జరిపిన ప్రతి భేటీలోనూ మాగుంట వ్యవహారం ప్రస్తావిస్తూనే వచ్చారు. కారణాలేమైనా మాగుంట విషయంలో వైసిపి అధినేత సిఎం జగన్ తీసుకున్న నిర్ణయం బాలినేనికి ఇబ్బందిగా మారింది. చివరికి ఒంగోలులో ఇళ్ల స్థలాలకు నిధులు ఇచ్చాక బాలినేని జిల్లాకు వచ్చారు. ర్యాలీ అనంతరం జరిగిన సభలోనూ మాగుంట కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. అయితే శుక్రవారం నాడు మాగుంటను బాలినేని కలిశారు. తాను అన్ని విధాలుగా ప్రయత్నాలు చేస్తున్న విషయాలను మాగుంటకు బాలినేని ఈ భేటీలో ప్రస్తావించారు. అధిష్టానం తీరుపై బాలినేని కూడా అసంతృప్తిగానే ఉన్నారు. ఆఖరు నిమిషం వరకూ ప్రయత్నాలు చేస్తానని, సిఎం జగన్‌పై ఒత్తిడి చేస్తామని బాలినేని ఈ సందర్భంగా మాగుంటకు స్పష్టంగా చెప్పారు. ఇక మాగుంట కూడా బాలినేని ప్రయత్నాలపై సంతృప్తిగానే ఉన్నారు. అన్ని విధాలా బాలినేని తన కోసం ప్రయత్నాలు చేశారనే భావనలోనే మాగుంట ఉన్నారు. అధిష్టానం ఆలోచనలపై ఇద్దరూ ఒకే భావనలో ఉన్నారు. మరో రెండు, మూడు ▶ 2లో

త్యాగధనుల స్ఫూర్తితో ప్రకాశిద్దాం!

(మొదటిపేజీ తరువాయి)

చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో వ్యవసాయ, అనుబంధ రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఆ రంగాల అభివద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. అందులో భాగంగా జిల్లాలో 4,47,300 ఎకరాల ఆయకట్టుకు సాగు నీరు అందించుటకు మరియు 15.25 లక్ష మంది ప్రజలకు తాగు నీటిని సరఫరా చేయుటకు 8,044 కోట్ల రూపాయల అంచనాతో వెలుగొండ ప్రాజెక్ట్ నిర్మాణానికి శ్రీకారం చుట్టగా, ఇప్పటి వరకు 5,974 కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. రైతుల సంక్షేమాన్ని దష్టిలో వుంచుకొని జిల్లాలో 616 రైతు భరోసా కేంద్రాలకు, 611 రైతు భరోసా కేంద్రాల పరిధిలో కస్టమర్ హైరింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి 21 కోట్ల రూపాయల రాయితీతో 57 కోట్ల రూపాయల విలువైన వ్యవసాయ యంత్ర పరికరాలను సరఫరా చేశామన్నారు. వైఎస్ఆర్ రైతు భరోసా– పిఎం కిసాన్ పథకంలో 2,84,113 మంది రైతుల ఖాతాల్లో 213 కోట్ల రూపాయలను జమ చేసినట్లు కలెక్టర్ వివరించారు. జిల్లాలో 1,72,852 వ్యవసాయ కనెక్షన్లకు 537 వ్యవసాయ ఫీడర్ల ద్వారా పగటిపూట 9 గంటలు విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. కొత్తపట్నం మండలం సముద్ర తీరాన 392 కోట్ల రూపాయలతో 35 ఎకరాలలో ఫిషింగ్ హార్బర్ ఏర్పాటుకు టెండర్ల ప్రక్రియ పూర్తి అయిందని, త్వరలో నిర్మాణ పనులు ప్రారంభిస్తామని కలెక్టర్ తెలిపారు.

84,873 మందికి పట్టాలు పంపిణీ

నవరత్నాలు – పేదలందరికి ఇళ్ళు కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఇల్లు లేని 1,25,922 మంది నిరుపేదలకు 2,580 ఎకరాలలో ఇళ్ల స్థలాలు ఇవ్వాలని నిర్ణయించినట్లు కలెక్టర్ తెలిపారు. ఇందులో 84,873 మందికి పట్టాలు పంపిణీ చేశామని, మిగిలినవి పురోగతిలో ఉన్నాయని తెలిపారు. ఇప్పటి వరకు ప్రభుత్వం నిర్దేశించి గహాల నిర్మాణాలు పూర్తి చేయగా, ఈ జనవరి నెలాఖరు వరకు మరో 18,300 గహాలు పూర్తిచేయుటకు పనులు జరుగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. డిఆర్‌డిఏ, మెప్మా, జిల్లా నీటియాజమాన్య సంస్థ ద్వారా వివిధ అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్నామన్నారు. అందరి సహకారంతో జిల్లాను జిల్లాను ప్రగతి పథంలో నడిపించడానికి తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు.

జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించటానికి సహకరిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, జిల్లా మంత్రి, ఎంపి, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. జిల్లాలో సత్వర న్యాయ సేవలు అందిస్తున్న ప్రధాన న్యాయమూర్తి, న్యాయాధిపతులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో శాంతి భద్రతలను పరిరక్షిస్తున్న జిల్లా ఎస్‌పి, పోలీస్ అధికారులకు, జిల్లా అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రజల ముందు ఉంచుతున్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలియజేశారు. అందరి సహకారంతో జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానని కలెక్టర్ తెలియజేశారు.

కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఎమ్మెల్సీ పోతుల సునీత, జిల్లా ఎస్‌పి మలికా గర్గ్, సంయుక్త కలెక్టర్ కె.శ్రీనివాసరావు, సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, డిఆర్ఒ ఆర్.శ్రీలత, ఒంగోలు ఆర్డీవో వి.విశ్వేశ్వరరావు, జిల్లా అధికారులు, ప్రజలు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

బాలినేని, మాగుంట భేటీ

(మొదటిపేజీ తరువాయి)

రోజులు వేచి చూడాలని బాలినేని సూచించారు. ఈ లోపు ఏదైనా సానుకూల నిర్ణయం వస్తుందేమోనన్న ఆలోచనలో ఉన్నారు. తదుపరి జాబితా వచ్చే వరకూ చూద్దామనుకుంటున్నారు. ఇక ఒంగోలు పార్లమెంటుకు మాగుంట కాకుండా వేరే పేరును ప్రకటిస్తే ఆయన ప్రత్యామ్నాయం చూసుకోవడం ఖాయం. ఈ విషయంలో బాలినేని కూడా ఇదే చెబుతున్నారు. వైసిపిలో టిక్కెట్టు ఇవ్వకపోతే ఆయన దారి ఆయన చూసుకోవడం సహజం కదా? అనే భావన వ్యక్తం చేస్తున్నారు. ఏదేమైనా మాగుంటను బాలినేని కలిసి టిక్కెట్టు విషయం.. జరుగుతున్న పరిణామాలపై చర్చించడం పార్టీ వర్గాల్లో ఉత్కంఠ చర్చకు దారితీసింది.



ఒంగోలులో జరిగిన ప్రదర్శనలో పాల్గొన్న నాయకులు

రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

(మొదటిపేజీ తరువాయి)

పేర్కొన్నారు. కమ్యూనిస్టు పార్టీలు పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ చట్టానికి నిధులు కేటాయించకుండా నిర్వీర్యం చేసేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని మోడీ లిఖితపూర్వకంగా ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా తాత్సారం చేస్తూ దేశంలోని రైతాంగాన్ని మరింత మోసం చేస్తున్నారన్నారు. మరోసారి బిజెపి అధికారంలోకి వస్తే బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం స్థానంలో మనువాద సిద్ధాంతాన్ని అమలు చేస్తారని అన్నారు. ఇప్పటికైనా ప్రజలు ఆలోచించి మతోన్మాద బిజెపిని తరిమి కొట్టాలన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు మాట్లాడుతూ బిజెపి పాలనలో రాజ్యాంగంలో ప్రజలకు కల్పించిన ప్రాథమిక హక్కులకు, ఆదేశిక సూత్రాలకు ముప్పు వాటిల్లిందన్నారు. దేశంలో రైతాంగ, కార్మిక, పట్టణ పేదల, మధ్యతరగతి ప్రజల, వ్యవసాయ కార్మికుల వ్యతిరేక పాలన సాగుతుందన్నారు. దీని నుండి బయట పడేందుకు బిజెపిని ఓడించి ఇంటికి పంపడమే ప్రజల ముందు ఉన్న ఏకైక లక్ష్యమన్నారు. రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఎస్.లలితకుమారి మాట్లాడుతూ దేశం అభివద్ధి జరగాలంటే బిజెపిని తరిమికొట్టటమే మార్గమన్నారు. ఐద్వా నాయకురాలు కంకణాల రమాదేవి మాట్లాడుతూ దేశంలో మహిళలకు రక్షణ కరువైందన్నారు. ఏపీ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు ఎం విజయ మాట్లాడుతూ దేశంలోని ఏ వర్గాన్ని అభివద్ధి చేయని బిజెపి పాలన మనకు అవసరమా.? అని ప్రశ్నించారు. ప్రకాశం జిల్లా అభివద్ధి వేదిక నాయకురాలు కె.అరుణ మాట్లాడుతూ భారత రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత అన్నారు. కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ కార్యాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి నాయకులు వినతిపత్రం అందజేశారు.

ఉత్సాహంగా బైక్, ట్రాక్టర్ ర్యాలీ


ఈ సందర్భంగా నిర్వహించిన బైక్, ట్రాక్టర్ ర్యాలీ ఒంగోలులోని మినీ స్టేడియం వద్ద నుండి ప్రారంభమై నెల్లూరు బస్టాండ్, కలెక్టరేట్, చర్చి సెంటర్, ట్రంక్ రోడ్, మస్తాన్‌దర్గా, పాత కూరగాయల మార్కెట్ మీదుగా అద్దంకి బస్టాండ్ వరకు కొనసాగింది. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, సిపిఎం రాష్ట్ర నాయకులు జాలా అంజయ్య, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన, కార్యదర్శులు పమిడి వెంకటరావు, పెంట్యాల హనుమంతరావు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్‌కె మాబు, కంకణాల ఆంజనేయులు, సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు, కార్యదర్శి జి.శ్రీనివాసులు, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రఘురామ్ ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వడ్డే హనుమారెడ్డి, కె.వీరారెడ్డి, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రావు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, పివిఆర్ చౌదరి, ఎస్ డి సర్దార్, ఆచార్య రంగా కిసాన్ సంస్థ ప్రధాన కార్యదర్శి చుంచు శేషయ్య, ఓ పి డి ఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావలి సుధాకర్ రావు, ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు ఆర్ మోహన్ పాల్గొన్నారు.

అభివృద్ధి వైపు అడుగులు

(మొదటిపేజీ తరువాయి)

సన్మానించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించేలా ఏర్పాటు చేసిన స్టాల్స్ అందరినీ ఆకర్షించాయి. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో విశేషంగా కషి చేస్తూ ఉత్తమ సేవలందించిన జిల్లా అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలతో జిల్లా కలెక్టర్ సత్కరించారు.

భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తదుపరి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేతత్వంలో రాజ్యాంగం రూపొందించారని జిల్లా కలెక్టర్ చెప్పారు. 1950 జనవరి 26వ తేదీన రాజ్యాంగం అమలులోకి వచ్చిందన్నారు. అప్పటినుంచి గణతంత్ర దినాన్ని ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని తెలిపారు. జాతి పిత మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ, వార్డు సచివాలయాలను ప్రవేశపెట్టారని తెలిపారు. 536 ప్రభుత్వ సేవలు ఒకే చోట లభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రతి ఇంటికి ట్యాప్ కనెక్షన్ ద్వారా తాగునీరు అందించే కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. వ్యవసాయ ఆధారిత జిల్లాలోని రైతులకు విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు ప్రభుత్వమే అందుబాటులోకి తెచ్చిందన్నారు. వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించేలా అనేక పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. తీర ప్రాంతాలు అధికంగా ఉన్నందున మత్స్య సంపద అభివద్ధికి ప్రభుత్వం కషి చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవరత్నాలు పేదలందరికీ ఇల్లు కార్యక్రమం కింద 288 లేఅవుట్‌లలో 47,805 గహాలు మంజూరయ్యాయన్నారు. 15,678 గహాలు నిర్మాణం పూర్తికాగా, మిగిలినవి వివిధ వివిధ దశల్లో ఉన్నాయన్నారు. ఆ కాలనీలలో రూ.కోట్లు నిధులు వెచ్చించి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. 277 రెవిన్యూ గ్రామాలలో భూ సమస్యలు శాశ్వత పరిష్కారం కోసం అత్యాధునిక సర్వే పద్ధతులలో సమగ్ర రీ సర్వే చేస్తున్నామని వివరించారు. డిఆర్‌డిఏ ద్వారా మహిళా సాధికారత కోసం అనేక పథకాలను ప్రభుత్వం సమర్థంగా అమలు చేస్తుందన్నారు. వేడుకలలో జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి, జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, అదనపు ఎస్పీ పి.మహేష్, ఆర్డీవోలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



వైసిపి నాయకులతో దద్దాల నారాయణ

మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా: దద్దాల

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

రాబోయే శాసనసభ ఎన్నికలలో తన గెలుపునకు సహకరించాలని, హనుమంతునిపాడు మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని వైసిపి కనిగిరి ఇన్‌ఛార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. శుక్రవారం ఆయన మాజీ ఎంపీపీ, వైసీపీ సీనియర్ నాయకులు గాయం బలరామిరెడ్డి, ప్రస్తుత ఎంపీపీ గాయం సావిత్రిని కనిగిరిలోని వారి స్వగహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ రాబోయే శాసనసభ ఎన్నికలలో వైసిపి జెండాను కనిగిరి గడ్డపైన ఎగురవేసేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గాయం ఈశ్వరమ్మ, కనిగిరి జెడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి, దాసరిపల్లి సర్పంచ్ భవనం కృష్ణారెడ్డి, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పని చేయాలి: మాజీ ఎమ్మెల్యే కందుల



బూత్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కందుల

ప్రజాశక్తి-కొనకనమిట్ల

రాబోయే భవిష్యత్తు టిడిపిదేనని, ఆ లక్ష్యంతో కార్యకర్తలు పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని గార్లదిన్నె పంచాయతీలోని వెలుగొండ శ్రీవెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. అనంతరం గార్లదిన్నె, నాగిరెడ్డిపల్లి గ్రామాలలో బూత్ కమిటీ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు అతి దగ్గరలో ఉన్నాయని కార్యకర్తలు నిర్లక్ష్యం విడనాడి గెలుపే ధ్యేయంగా పని చేయాలని సూచించారు. ఓటరు లిస్టులో తప్పులు ఉంటే అధికారులకు ఫిర్యాదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కన్వీనర్ మూరబోయిన బాబురావు, పొదిలి మాజీ ఏఎంసీ చైర్మన్ చప్పిడి రామలింగయ్య, మండల మాజీ కన్వీనర్లు కనకం నరసింహారావు, తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, వెలుగొండ ఆలయ మాజీ చైర్మన్ కుందూరు కాశిరెడ్డి, మాజీ సర్పంచ్ దేవిరెడ్డి శ్రీనివాసులరెడ్డి, నాయకులు జవాజి బాషాపతినాయుడు, కాటంరాజు, భీమాంజనేయరెడ్డి, కోడె గురవయ్య, బూత్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హౌసింగ్ డీఈకి అవార్డు

ప్రజాశక్తి-దర్శి: పలు శాఖల్లో పనిచేస్తున్న అధికారులకు ఉత్తమ అవార్డులు లభించాయి. దర్శిలో హౌసింగ్ డీఈ నిరీక్షణరావు ఒంగోలులోని కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్, ఎస్‌పిల చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్నారు. విద్యుత్ డీఈ కరీమ్, తాళ్లూరులో పనిచేస్తున్న వ్యవసాయాధికారి ప్రసాదరావుతో పాటు నియోజకవర్గంలో పలువురు అధికారులు ఉత్తమ అవార్డులు అందుకున్నారు.

మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

కలెక్టర్ రంజిత్‌బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా తెలిపారు. 75వ గణతంత్ర వేడుకలు శుక్రవారం స్థానిక కలెక్టరేట్ ఆవరణలోని పోలీస్ కవాతు మైదానంలో ఘనంగా జరిగాయి. 526 స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ.1.05 కోట్ల రుణాలను కలెక్టర్ ద్వారా పంపిణీ చేశారు. అభివృద్ధిని చాటి చెప్పేలా శకటాల ప్రదర్శన ఉందని కలెక్టర్ అన్నారు. జాతీయ నేతల వేషధారణలతో అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారుల ప్రదర్శన ప్రత్యేకంగా ఆకట్టుకుంది. జిల్లా కలెక్టర్ చిన్నారుల వద్దకు వచ్చి ప్రత్యేకంగా అభినందించారు. మహిళలకు సంరక్షణ కల్పించే దిశ యాప్ పనితీరుపై పోలీసులు నిర్వహించిన ప్రదర్శన అందరినీ ఆలోచింపజేసింది. తదుపరి శకటాల ప్రదర్శనలో విద్యాశాఖ శకటం ప్రథమ బహుమతి పొందగా, వ్యవసాయ, ఉద్యానవన, ఏపీఎంఐపి శాఖల శకటం ద్వితీయ బహుమతి, పౌర సరఫరాల శాఖ, పౌరసరఫరాల సంస్థ శకటం తతీయ బహుమతిని సొంతం చేసుకుంది. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ శకటం ప్రోత్సాహక బహుమతిని అందుకుంది. నర్సాయ పాలెం బాలయోగి గురుకుల పాఠశాల విద్యార్థుల ప్రదర్శన ప్రథమ బహుమతి అందుకోగా, బాపట్ల అక్బర్ పేట ఏపీ సోషల్ వెల్ఫేర్ విద్యార్థులు ద్వితీయ, బాపట్ల ఎస్ఎం కళాశాల విద్యార్థులు తృతీయ బహుమతి అందుకున్నారు.



స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో ఉన్న చిన్నారులతో కలెక్టర్, ఎస్పి, ఎమ్మెల్యే

ఆకట్టుకున్న పోలీస్ జాగిలాల ప్రదర్శన

భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ ఆవరణలోని పోలీస్ కవాతు మైదానంలో జరిగిన పోలీస్ జాగిలాల ప్రదర్శన ఆకట్టుకుంది. కలెక్టర్ పి రంజిత్ బాషాకు బొకే అందించి సెల్యూట్ చేసిన విధానం, చేసిన విన్యాసాలు, కేసుల చేదనలో జాగిలాల పాత్ర కళ్లకు కట్టినట్లు వివరించారు. దిశ యాప్ మహిళలకు ఏ విధంగా రక్షణ కల్పిస్తుంది.. దానిని ఏ విధంగా ఉపయోగించాలి, దిశ యాప్ ఎస్ఓఎస్ బటన్ ప్రెస్ చేసిన వెంటనే ఆపదలో ఉన్న వారి వద్దకు పోలీసులు ఎలా చేరుకుని రక్షిస్తారు.. అనే విషయాన్ని పోలీసులు దిశ యాప్ డెమో నిర్వహించి వివరించారు. పోలీస్ శాఖకు చెందిన నలుగురు సేవాపథకాలు, 38 మంది ప్రశంసాపత్రాలు అందుకున్నారు.

ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు చేరాలి..

ప్రభుత్వ సంక్షేమ ఫలాలను ప్రజలందరికీ చేరువయ్యేలా ప్రభుత్వ యంత్రాంగం కషి చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ తెలిపారు. గణతంత్ర దినోత్సవంలో భాగంగా శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌పై జిల్లా సంయుక్త కలెక్టర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి పి.వెంకటరమణ, కలెక్టరేట్ ఏవో కె.గోపికష్ణ, పౌరసరఫరాల శాఖ అధికారి విలియమ్స్, కార్పొరేషన్ డిఎం శ్రీలక్ష్మి, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.



అవార్డు అందుకుంటున్న తేళ్ల మహాలక్ష్మి

అధికారులకు ఉత్తమ అవార్డులు

ప్రజాశక్తి-ఒంగోలు : చీమకుర్తిలోని ఎపి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కాలేజీలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న తేళ్ల మహాలక్ష్మి ఉత్తమ సూపరిండెంట్‌గా ఎంపికయ్యారు. గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ దినేష్ కుమార్ చేతుల మీదుగా మహాలక్ష్మి అవార్డును అందుకున్నారు.



అవార్డు అందుకుంటున్న సాతులూరి అరుణ

ప్రజాశక్తి-ఒంగోలు : కొండపిలోని ఎపి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కాలేజీలో ప్రిన్సిపల్‌గా పనిచేస్తునర్న సాతులూరి అరుణ ఉత్తమ ప్రిన్సిపల్‌గా ఎంపికయ్యారు. గణతంత్ర వేడుకల్లో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ చేతుల మీదుగా అరుణ ఉత్తమ అవార్డును అందుకున్నారు.

ప్రజాశక్తి- గిద్దలూరు రూరల్ : మండల పరిధిలోని వివిధ శాఖలకు చెందిన పలువురు అధికారులు ఉత్తమ అధికారులుగా ఎంపికయ్యారం. ఒంగోలులో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కెలెక్టరు దినేష్ కుమార్, ఎస్పి మల్లిక గర్గ్ చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. ఉత్తమ అవార్డులు అందుకున్న వారిలో గిద్దలూరు సబ్ ఇన్‌స్పెక్టర్ మహేష్ ,ఎస్‌బి కానిస్టేబుల్ శ్రీనివాసులు, కోర్టు కానిస్టేబుల్ ప్రసాద్, హోంగార్డ్ రామకష్ణ,ఇన్‌ఛార్జి సిడిపిఒ జ్యోతి, సంజీవరావుపేట సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ షేక్ సుమయా ఉన్నారు.



అవార్డులు అందుకున్న అధికారులు

బాధితులకు ఆర్థిక సాయం అందజేత

యర్రగొండపాలెం : మండల పరిధిలోని గురిజేపల్లి గ్రామంలో అగ్ని ప్రమాదం కారనంగా రెండు గడ్డి వాములు దగ్ధమయ్యాయి. ఈ విషయం గురించి తెలుసుకున్న వైసిపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి తాటిపర్తి చంద్రశేఖర్ హుటాహుటిన గురిజేపల్లి వెళ్లారు. బాధితులు అచ్చయ్య, వెంకటేశ్వర్లును పరామర్శించారు. అనంతరం రూ. 20 వేలు ఆర్థిక సాయం చేశారు. అనంతరం తహశీల్దారు రవీంద్రారెడ్డికి ఫోన్ చేసి బాధితులకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్, జడ్‌పిటిసి చేదూరి విజయ భాస్కర్, సర్పంచి ఫిలిప్, వైసిపి మండల కన్వీనర్ కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, మార్కెట్ యార్డు డైరెక్టర్ కొర్రపోలు జయరావు, వైసిపి నాయకుడు బాల చెన్నయ్య పాల్గొన్నారు.

ఏడు అడుగుల జెర్రిపోతు పట్టివేత

యర్రగొండపాలెం : యర్రగొండపాలెంలో నివాసముంటున్న వైసిపి పుల్లలచెరువు మండలకన్వీనర్ భోగోలు వెంకట సుబ్బారెడ్డి గృహంలోకి శుక్రవారం ఏడు అడుగుల జర్రిపోతు పాము దూరింది. ఈ విషయాన్ని గురించి అటవీ శాఖ స్నేక్ రిక్యూవర్ మల్లికార్జునకు సమాచారం అందించారు. మల్లికార్జున అక్కడకు చేరుకొని అతి చాకచక్యంగా జర్రిపోతు పామును పట్టుకున్నారు. దీంతో ఆ వీధి ప్రజలంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ సందర్భంగా స్నేక్ రిక్యూవర్ మల్లికార్జున మాట్లాడుతూ పాములు కనిపిస్తే చంపకూడదని తెలిపారు. సమాచారం తెలిపితే తాము వాటిని పట్టుకొని దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంలో వదిలి వేస్తామని తెలిపారు.

కలనూతలలో డీప్‌బోరు ఏర్పాటు

ప్రజాశక్తి-పెద్దారవీడు

మండల పరిధిలోని కలనూతల గ్రామంలో జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ సొసైటీ ఆధ్వర్యంలో డీప్‌బోరు ఏర్పాటు చేశారు. ఈ బోరును ఎంపిడిఒ జి.రాజ్‌కుమార్ మరియు కలనూతల గ్రామ సర్పంచ్ గొర్రా భూలక్ష్మి చేతుల మీదుగా జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ ఫౌండర్ మరియు డైరెక్టర్ బిషప్ రెవ.డాక్టర్ గుర్రం శేఖర్ శుక్రవారం ప్రారంభించారు. కలనూతల గ్రామంలో దాదాపు 200 కుటుంబాలు నీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు గ్రామ పెద్దలు, తెలుగు బాప్టిస్ట్ సంఘ పెద్దలు మార్కాపురంలోని జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ ఆఫీస్‌కి వచ్చి బిషప్ రెవ.డాక్టర్ గుర్రంశేఖర్‌కు సమస్యను వివరించారు. స్పందించిన బిషప్ రెవ.డాక్టర్ గుర్రంశేఖర్ రూ.2 లక్షల రూపాయలు వెచ్చించి డీప్ బోరు వేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ జి.రాజ్‌కుమార్, జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ సొసైటీ ట్రెజరర్ సునీత, రూత్ బెని, జెఎల్ఎం సొసైటీ కో ఆర్డినేటర్ ఎంఎస్.విజయ్‌కుమార్, ఫీల్డ్ సూపర్ వైజర్ బుట్టి దిలీప్‌కుమార్, ఫీల్డ్ వర్కర్స్ పులుకూరి ఇమ్మానుయేల్, ఆలేటి నాసరయ్య, పల్లె ఓబులేసు, సంఘ పెద్దలు కటికల సాల్మన్, చిలక యోసేపు, కటికల దావీదు, చేదూరి పిచ్చయ్య, సంఘ కాపరి యద్దనపూడి ఇశ్రాయేలు తదితరులు పాల్గొన్నారు.



డీప్ బోరు వేస్తున్న దృశ్యం

మహిళ ఆత్మహత్య

మార్కాపురం రూరల్ : ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఓ మహిళ ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటన మండల పరిధిలోని జమ్మనపల్లి గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు ప్రకారం.. గ్రామానికి చెందిన గంజి మహాలక్ష్మమ్మ (37) అనే మహిళ ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. పోలీసుల దర్యాప్తులో ఆర్థిక ఇబ్బందుల కారణంగానే మహాలక్ష్మమ్మ ఆత్మహత్యకు పాల్పడినట్లు తేలింది. రూరల్ ఎస్ఐ వెంకటేశ్వర నాయక్ ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇద్దరికి గాయాలు

దొనకొండ : బైకులు ఢీకొన్న ఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ ఘటన దొనకొండలోని గ్రోమోర్ సెంటర్ సమీపంలో శుక్రవారం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం... వీర వెంకటాపురానికి చెందిన మాలప్రోలు వెంకటయ్య ప్రధాన రహదారి పక్కనే ఉన్న వెల్డింగ్‌షాపు వద్ద పని చూసుకొని ఇంటికి వస్తున్నాడు. అదే సమయంలో ఇండ్లచెరువు గ్రామంలో పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న కోటేశ్వరరావు పాఠశాలలో గణతంత్ర వేడుకలు ముగించుకొని ద్విచక్ర వాహనంపై దర్శికి బయలు దేరాడు. ఘటనా స్థలం వద్ద వెంకటయ్య బైకును ఢీకొట్టాడు. దీంతో వెంకటయ్యకు తీవ్రంగానూ, కోటేశ్వరరావుకు సల్పగాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన వెంకటయ్యను 108 వాహనంలో మార్కాపురం వైద్యశాలకు తరలించారు. స్వల్పంగా గాయపడిన ఉపాధ్యాయుడు కోటేశ్వరరావుకు తోటి ఉపాధ్యాయులు స్థానికంగా వైద్యం చేయించారు.

జూదరులు అరెస్టు

దర్శి : దర్శిలోని లంకోజనపల్లి రోడ్డులో పేకాట ఆడుతున్న ఏడుగురు జూదరులను అదుపులోకి తీసుకుని వారి వద్ద రూ.10,500 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎఎస్ఐ రాంబాబు తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచనున్నట్లు ఎఎస్ఐ తెలిపారు.

ఎస్ఐ కోటేశ్వరరావుకు సన్మానం

మార్కాపురం : మార్కాపురం పట్టణ ఎస్ఐ పి.కోటేశ్వరరావు బాపట్ల జిల్లాకు బదిలీ అయ్యాడు. బదిలీపై వెళుతున్న సందర్భంగా కోటేశ్వరరావును మార్కాపురం సిఐ ఆవుల వెంకటేశ్వర్లు శుక్రవారం సత్కరించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ డిఎస్‌పి షహనాజ్ అహ్మద్, మార్కాపురం రూరల్ ఎస్ఐ ఎం.వెంకటేశ్వరనాయక్ పాల్గొన్నారు.

వైపాలెంలో బైక్ ర్యాలీ

యర్రగొండపాలెం : కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక, రైతు కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కిసాన్ సంయుక్త మోర్చా ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, ఎఐటియుసి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి దేవండ్ల శ్రీనివాస్, నాయకులు బాణాల రామయ్య, మన్నే సాంబశివరావు, చెన్నయ్య, యోగయ్య, విస్వరూపాచారి, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు పూర్ణ కంటి తిరుమలయ్య, గుమ్మా రాజయ్య, రవి పాల్గొన్నారు.

సెబ్ సిఐగా కొండారెడ్డి

ప్రజాశక్తి -గిద్దలూరు రూరల్

గిద్దలూరు సెబ్ సిఐగా ఎస్. కొండారెడ్డి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. కొండారెడ్డి పల్నాడు జిల్లా పిడుగురాళ్ల సిఐగా పనిచేస్తూ బదిలీపై గిద్దలూరు వచ్చారు. గతంలో ఇక్కడ సెబ్ సీఐ విధులు నిర్వహిస్తున్న అరుణకుమారి తిరుపతి జిల్లా నాయుడు పేటకు బదిలీపై వెళ్లారు.

వెంకయ్యకు దామచర్ల నివాళి

ప్రజాశక్తి-కొండపి

మండల పరిధిలోని చిన్న వెంకన్నపాలెం గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు కోటి వెంకయ్య అనారోగ్యంతో మృతిచెందాడు. ఆయన మృతదేహాన్ని టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. ఈకార్యక్రమంలో ఎఎంసి మాజీ చైర్మన్ జి. రామయ్యచౌదరి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

గణతంత్ర వేడుకల్లో అవార్డుల పంపిణీ



కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న డిఆర్‌ఒ

ప్రజాశక్తి - బాపట్ల

గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పోలీస్ పెరేడ్ గ్రౌండ్ వేదికగా వివిధ శాఖల ప్రత్యేక శకటాల ప్రదర్శన నిర్వహించారు. అధికారులు, ఉద్యోగులకు ఉత్తమ సేవల ప్రశంసా పత్రాలను కలెక్టర్ పి రంజిత్ భాష, ఎస్పీ వకుల్ జిందాల్, డిఆర్‌ఓ పివి రమణ, ఎంఎల్‌ఎ కోన రఘుపతి, జెసి సిహెచ్ శ్రీధర్, ఆర్‌డిఒ గంధం రవీందర్ అందజేశారు. డిఆర్‌ఓ పివి రమణ, జిల్లా వ్యవసాయ అధికారి అబ్దుల్ సత్తార్, జిల్లా రవాణా అధికారి చంద్రశేఖర రెడ్డి, డిఎం అండ్ హెచ్‌ఒ ఎస్ విజయమ్మ, డిఇఒ పివిజె రామారావు, డిఆర్డిఎ పిడి అర్జునరావు అవార్డులు అందుకున్నారు. మండలంలోని చెరువు జమ్ములపాలెం పంచాయతీ కార్యదర్శి బి సుధాకర్ ఉత్తమ సేవా ప్రశంసా పత్రాన్ని కలెక్టర్ రంజిత్‌బాషా ద్వారా అందుకున్నారు.

సంతమాగులూరు : మండలంలోని చవిటిపాలెం హెల్త్ అండ్ వెల్ నెస్ సెంటర్ నందు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న సరిమెళ్ళ సురేష్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖాదికారి నుండి ఉత్తమ సిహెచ్‌ఒ అవార్డు అందుకున్నారు.

వేటపాలెం : చీరాల డిఎస్‌పి పి ప్రసాదరావు, స్థానిక మండల పరిషత్ ప్రాంగణంలోని మత్స్య శాఖ ఎడి కృష్ణ కిషోర్, లీగల్ మెట్రలజీ సిఐ నాగేశ్వరరావు, తహశీల్దారు కార్యాలయంలోని జూనియర్ అసిస్టెంట్ జగదీష్, స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ మల్లవరపు శ్రీనివాసరావు అవార్డులు అందుకున్నారు.

మేదరమెట్ల : గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ రంజిత్ భాష చేతుల మీదగా ఉత్తమ ఎంపిడిఒగా సురేష్‌బాబు ప్రశంసా పత్రం అందుకున్నారు.

రేపల్లె : అహ్మదీయ ఎడ్యుకేషన్ సొసైటీ నిర్వాహకులు సయ్యద్ తాహెర్ అహ్మద్ అత్యుత్తమ సేవా ప్రశంసా పత్రంను గణతంత్ర దినోత్సవ వేడుకల్లో బాపట్ల కలెక్టర్ పి రంజిత్ భాషా చేతుల మీదగా అందుకున్నారు.



75వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రశంసాపత్రాలు అందుకున్న జిల్లా అధికారులు జిల్లా గనులు, భూగర్భశాఖ జిల్లా అధికారి రాజేష్‌కుమార్,డ్వామా పీడి అర్జున్‌రావు,, డిఎస్‌వో విలియమ్స్, శ్రీలక్ష్మి, డిఆర్‌ఓ వెంకటరమణ, .జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ విజయమ్మ, జిల్లా వ్యవసాయాధికారులు అబ్దుల్ సత్తార్,జెన్నమ్మ, విజయనిర్మల, జిల్లా విద్యాశాఖాధికారి పిజెవి రామారావు



ఎలక్ట్రికల్ ఇఇ ఆంజనేయులు, డిఆర్‌డిఎ పీడి సిహెచ్ కృష్ణ, పంచాయితీ కార్యదర్శి బి సుధాకర్, మేదరమెట్ల ఎంపిడిఒ, పంగులూరు ఎపిఎం జ్యోతిప్రసాద్, పంగులూరు ఎంపిడిఒ, పంగులూరు రమేష్



విఒఎల సమావేశంలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె ధనలక్ష్మి

30, 31తేదీల్లో యానిమేటర్ల ధర్నా

ప్రజాశక్తి - బాపట్ల

వెలుగు యానిమేటర్ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కోరుతూ ఈ నెల 30, 31తేదీల్లో విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి వంటావార్పు నిరసన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో యానిమేటర్లు తరలిరావాలని యానిమేటర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ధనలక్ష్మి కోరారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య ప్రజా సంఘాల కార్యాలయంలో శుక్రవారం జరిగిన వెలుగు యానిమేటర్లు ఉద్యోగుల సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. మహాధర్నాకు విఒఎలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి కె లక్ష్మి, ఉపాధ్యక్షురాలు కృష్ణకుమారి, కోశాధికారి జె జ్యోతి, మండల కమిటీల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.



భూమి పట్టాలు అందజేస్తున్న వైసిపి ఇన్‌ఛార్జి హనిమిరెడ్డి

లబ్ధిదారులకు భూముల పంపిణీ

ప్రజాశక్తి- సంతమాగులూరు

రాష్ట్రంలో సంక్షేమ పథకాలు, అభివృద్ధే ధ్యేయంగా సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పరిపాలన చేస్తున్నారని వైసీపీ ఇన్‌చార్జి పానెం హనిమిరెడ్డి అన్నారు. మండలంలోని మిన్నేకల్లు గ్రామంలో 160మంది దళితులకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన రిజిస్ట్రేషన్ భూపట్టాలను శుక్రవారం అందజేశారు. మాజీ ఎఎంసి చైర్మన్ బొల్లినేని రామకృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో హనిమిరెడ్డి మాట్లాడుతూ 2019 ఎన్నికల ముందు చెప్పినట్లుగానే సిఎం జగన్మోహన్‌రెడ్డి కులం, ప్రాంతం, పార్టీలకతీతంగా అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి నివేశన స్థలాలు అందించి నూరు శాతం పేదవారి సొంతింటి కల నిజమైందన్నారు. నవరత్నాల అమలులో ప్రతి ఒక్కరికి ఆర్థిక భరోసా కల్పించారని అన్నారు. గ్రామాల్లో ప్రజా స్పందన చూస్తుంటే చంద్రబాబు ప్రతిపక్ష నాయకుడిగా కూడ సెలవు తీసుకునే రోజులు ముందున్నాయని అన్నారు. 2024ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కష్టపడి మళ్లీ జగనన్నను సిఎంని చేసుకుందామని కోరారు. తొలుత గ్రామ నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో జడ్పిటిసి అడవి శ్రీనివాసరావు, ఎఎంసి వైస్ చైర్మన్ విప్పల ముసలారెడ్డి, ఒరుగంటి కోటిరెడ్డి, శ్రీకృష్ణ పానకాలరావు, జిర్రా రమేష్ పాల్గొన్నారు.



గణతంత్ర దినోత్సవం సందర్భంగా అంబేద్కర్‌కు నివాళి

అంబేద్కర్‌కు నివాళి

ప్రజాశక్తి - బాపట్ల

బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ నాయకులు కొచ్చర్ల వినయ్ రాజు ఆధ్వర్యంలో 75వ గణతంత్ర వేడుకలు నిర్వహించారు. స్థానిక ఎంఆర్సీ ఎదురు అంబేద్కర్ దంపతుల విగ్రహాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు గడ్డం ఏలియా, అంబేద్కర్ యువజన సేవా సంఘం అధ్యక్షులు గుదే రాజారావు పాల్గొన్నారు.

మహిళల ఐక్యతే అభివృద్ధికి సోపానం



చుండూరులో అంగన్‌వాడీలను అభినందిస్తున్న రమాదేవి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మహిళలంతా ఐకమత్యంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి రమాదేవి అన్నారు. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో శుక్రవారం అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాల యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో అంగన్‌వాడీల అభినందన సభ నిర్వహించారు. సభకు యూనియన్ మండల అధ్యక్షురాలు బి రమాదేవి అధ్యక్షత వహించారు. సభలో ఆమె మాట్లాడు తూ ఐక్యంగా ఉంటే దేనినైనా సాధించుకోగలరని అన్నారు. అంగన్‌వాడీల సమస్యలపై 42 రోజులపాటు చేసిన నిరవధిక సమ్మెలో భాగంగా ప్రభుత్వం ఎట్టకేలకు దిగివచ్చి కొంత మేరకైనా సమస్యలు పరిష్కారం చేసుకోగలిగారని అన్నారు. వేతనాలు జూన్ నెల్లో పెంచుతామని చెప్పినప్పటికీ దానితోపాటు ప్రధానమైన రిటైర్మెంట్ బెనిఫిట్, మట్టి ఖర్చులు, ఆయాలకు పదోన్నతి, ఉద్యోగ విరమణ పెంపుదల వంటి వివిధ రకాల సమస్యలు పరిష్కారం అయ్యాయని అన్నారు. వీటన్నిటిని మరో రెండు మూడు రోజుల్లో ప్రభుత్వం జీఒ రూపంలో విడుదల చేసే విధంగా ఒప్పందం జరిగిందని అన్నారు. అనంతరం విజయవాడ ధర్నాకు విచ్చేసిన అంగన్‌వాడీలను పోలీసులు అనేక రూపాల్లో వివిధ ప్రాంతాలకు తరలించడం, దానిలో మొక్కఓని దీక్షతో ధైర్యంగా ఎదుర్కొని నిలబడిన పలువురు అంగన్ వాడీలను షాలువాలతో సత్కరించారు. భారత రాజ్యాంగ పీఠికపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు జి సుధాకర్, టి కృష్ణమోహన్, ఎం సత్యనారా యణ, బి అగస్టీన్, జి నాగరాజు, పి మనోజ్, పల్లికోన, వెల్లటూరు సూర్యలక్ష్మి, గృహలక్ష్మి పాల్గొన్నారు.

చుండూరు : 42రోజులపాటు సమ్మె చేసి సమస్యలను సాధించుకోగలిగిన అంగన్‌వాడీలను శుక్రవారం అభినందించారు. సభలో విజయవాడ ధర్నాకు వెళ్లి అష్ట కష్టాలు పడి సమస్యల పరిష్కారానికి చివరి వరకు నిలబడిన పలువురు అంగన్‌వాడీలను ఐద్వ రాష్ట్ర కార్యదర్శి డి రమాదేవి సన్మానించారు. ఉద్యమాలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. 42రోజులపాటు చేపట్టిన సమ్మెతో ప్రభుత్వం దిగివచ్చి జూన్లో వేతనాలు పెంచుతానని చెప్పడంతో పాటు మరి కొన్ని సమస్యలను పరిష్కరించి త్వరలో జీఒ విడుదలకు సిద్ధమవుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు బి ఆగస్టీన్, టి కృష్ణమోహన్ పాల్గొన్నారు.

మార్టూరు రూరల్ : ఐక్య పోరాటాల ద్వారానే విజయం సాధ్యమని అంగన్‌వాడి పోరాటం తెలియజేస్తుందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల హనుమంతరావు అన్నారు. అంగన్‌వాడీల డిమాండ్లను ప్రభుత్వం అంగీకరిం చిన నేపథ్యంలో యద్దనపూడి, మార్టూరు మండలాల పరిధిలోని అంగన్‌వాడీలు స్థానిక తహశీల్దారు కార్యాల యం వద్ద విజయోత్సవ సభ శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో మార్టూరు, యద్దనపూడి అంగన్‌వాడీ యూనియన్ నాయకులు తాళ్లూరి రాణి, పల్లెపోగు శ్యామల, నాగ పుష్పరాణి, కుసుమ, జ్యోతి, రాజేశ్వరి, సిహెచ్ జ్యోష్న, వై రత్నకుమారి, నాగరాజ, రమాదేవి, రేవతి, దేవరాణి, హేమలత, ప్రేమానందం పాల్గొన్నారు.



భట్టిప్రోలులో రాజ్యాంగ పీఠికపై ప్రతిజ్ఞ చేస్తున్న అంగన్‌వాడీ



మార్టూరులో అంగన్‌వాడీల సభలో బత్తుల హనుమంతరావు



కార్మికులతో మాట్లాడుతున్న కె ఉమామహేశ్వర రావు

కార్మికుల సంక్షేమమే లక్ష్యం

సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఉమా మహేశ్వరరావు
సీఐటీయులో చేరిన మున్సిపల్ కార్మికులు

ప్రజాశక్తి - చీరాల

మున్సిపాలిటీ ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న 120మంది కార్మికులు, క్లాప్ డ్రైవర్లు శుక్రవారం సిఐటియు సంఘంలో చేరారు. ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ విస్తృత సమావేశం స్థానిక మున్సిపల్ చిల్డ్రన్స్ పార్క్ లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 16రోజుల పాటు మున్సిపల్ కార్మికులు వీరోచితంగా పోరాడిన ఫలితంగా అనేక విజయాలు సాధించినట్లు తెలిపారు. ప్రభుత్వంతో కుదిరిన ఒప్పందాల్లో క్లీన్ ఎన్విరాన్మెంట్ వర్కర్స్ కు రూ.15వేల నుండి రూ.21వేలకు జీతం పెరిగిందని తెలిపారు. శానిటేషన్ డ్రైవర్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కార్మికులకు రూ.18,500 నుండి రూ.24500కు జీతం పెరిగిందని తెలిపారు. పారిశుద్ధ్య ఇంజనీరింగ్ కార్మికులు అందరికీ రిటైర్మెంట్ బెనిఫిట్ కింద రూ.75వేలు, ఎక్స్‌గ్రేషియో కింద చెల్లించే సాధారణ మృతికి రూ.2లక్షలు, ప్రమాద మృతికి చెల్లించే రూ.5లక్షలను రూ.7లక్షలకు, దహన సంస్కారాలకు రూ.15వేల నుండి రూ.20వేలకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఇంజనీరింగ్ కార్మికులకు స్కిల్డ్, సెమీస్కిల్డ్ జీతాల చెల్లింపుకు అధికారులతో కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వాటర్ సెక్షన్, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్లు, మేస్త్రీలకు జీఒను సవరించి న్యాయం చేస్తామని ప్రభుత్వం అంగీకరించిందని వివరించారు. ప్రభుత్వం అంగీకరించిన ఒప్పందాలు అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే కార్మికుల ప్రయోజనాల కోసం మరో దశ పోరాటానికి సిద్ధం కావాలని కోరారు. సమావేశానికి సిహెచ్ వీరస్వామి అధ్యక్షత వహించగా సిఐటియు పట్టణ అధ్యక్షులు ఎన్ బాబురావు, మునిసిపల్ ఫెడరేషన్ పట్టణ కమిటీ నాయకులు ఎన్ రాజు, వై సింగయ్య, జి ఇమ్మానియేల్, శంకర్ పాల్గొన్నారు.

నగరంలో త్రివర్ణ పతాక రెపరెపలు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

గణతంత్ర దినోత్సవ వేడుకలు ఒంగోలు నగరపాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను కమిషనర్ ఎం వెంకటేశ్వరరావు ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డి, మేయర్ గంగాడ సుజాత, డిప్యూటీ మేయర్ వేమూరి బుజ్జి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ విభాగాలలో ప్రతిభ కనబరిచిన కార్పొరేషన్ అధికారులు, సిబ్బందికి ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి చేతులమీదుగా అభినందన పత్రాలు అందజేశారు.

వైసిపి కార్యాలయంలో..

ఒంగోలు వైసిపి జిల్లా కార్యాలయంలో గణతంత్రదినోత్స వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఆపార్టీ జిల్లా అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, ఎంఎల్‌సి పోతుల సునీత, పిడిసిసి బ్యాంకు చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, వైసిపి నగర కన్వీనర్ కటారి శంకర్, మహిళా నాయకురాలు మాధవి, పలువురు వైసిపి నాయకులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

జిల్లా కోర్టు ఆవరణలో..

ప్రతి ఒక్కరూ తమ యొక్క హక్కులతో పాటు బాధ్యతలను తెలుసుకొని ముందుకు వెళ్లాలని, చట్టాల పట్ల ప్రాథమిక అవగాహన కలిగి ఉండాలనిజిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ భారతి అన్నారు. జిల్లా కోర్టు ఆవరణలో శుక్రవారం జాతీయజెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అదనపు జిల్లా న్యాయమూర్తులు అమ్మనరాజా, సోమశేఖర్, జూనియర్ సివిల్ న్యాయమూర్తులు బార్ అసోసియేషన్ అధ్యక్షులు నల్లూరి సత్య శ్రీనివాసులు, సెక్రటరీ నాగేశ్వరావు, లైబ్రరీ సెక్రటరీ పాలవెల్లి సంజీవరెడ్డి, న్యాయవాదులు పాల్గొన్నారు.



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి భారతి



ఒంగోలు నగర పాలక సంస్థ కార్యాలయంలో..



ఒంగోలులోని వైసిపి కార్యాలయంలో..

షర్మిల పర్యటనను జయప్రదం చేయండి

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సైదా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఏపీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలారెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సైదా కోరారు. ఏపిసిసి అధ్యక్షురాలుగా బాధ్యతలు చేపట్టిన వైఎస్ షర్మిలా రెడ్డి మొట్టమొదటిసారి ఒంగోలులో జరిగే జిల్లా విస్తతస్థాయి సమావేశానికి విచ్చేయుచున్న సందర్భంగా ఆమెకు ఘన స్వాగతం పలికేందుకు భారీ ఎత్తున ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. శుక్రవారం నాడు స్థానిక విష్ణుప్రియ కన్వెన్షన్ హాలులో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 27న ఉదయం 10:30 గంటలకు ఒంగోలులో జరిగే జిల్లా కాంగ్రెస్ విస్తత స్థాయి సమావేశానికి షర్మిలారెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు. ఆమెతో పాటు పీసీసీ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జ్ మాణిక్యం ఠాగూర్, మాజీ రాజ్యసభ సభ్యులు కేవిపి రామచంద్రరావు, సిడబ్ల్యూసి సభ్యులు ఎన్ రఘువీరారెడ్డి హాజరవుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఒంగోలు నగర అధ్యక్షురాలు టి.నాగలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నన్నూరి సీతారామాంజనేయులు, యర్రగొండపాలెం నియోజకవర్గ బాధ్యులు మెడబలిమి వెంకటేశ్వరరావు, కొండేపి నియోజకవర్గ సమన్వయకర్త బొడ్డు సతీష్,జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కైపు వెంకటకష్ణారెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న షేక్ సైదా

నేడు సిల్వన్‌రాజుకు పౌర సన్మానం

ప్రజాశక్తి-టంగుటూరు

ఇండియన్ రెవెన్యూ సర్వీస్ (ఐఆర్‌ఎస్)కు ఎంపికైన ఇన్‌కంటాక్స్ అసిస్టెంట్ కమిషనర్ కురుగుంట్ల సిల్వన్‌రాజుకు శనివారం సాయంత్రం ఆరు గంటలకు పౌర సన్మానం నిర్వహించనున్నట్లు ఆహ్వాన కమిటీ నాయకులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సిల్వన్‌రాజు నెల్లూరు, ప్రకాశం, గుంటూరు జిల్లాల్లో పేద విద్యార్థులకు, వికలాంగులకు, వృద్ధులకు, మహిళలకు చేసిన సేవా కార్యక్రమాలను వివరించారు. పౌర సన్మానానికి స్నేహితులు, ఆత్మీయులు, అభిమానులు హాజరుకావాలని కోరారు.

ఆకట్టుకున్న శకటాల ప్రదర్శన

- వ్యవసాయ శకటానికి ప్రథమ బహుమతి
- సాంస్కృతిక కార్యక్రమాలు అదుర్స్
- 538 మందికి ప్రశంసాపత్రాలు



పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న ఎస్‌పి, కలెక్టర్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

దేశ 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మెప్మా, వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ, ఎపిఎంఐపి, గహ నిర్మాణ శాఖ, జిల్లా నీటి యాజ్యమాన్య సంస్థ, రవాణా శాఖ, జిల్లా గ్రామీణాభివద్ధి సంస్థ, విద్యా శాఖ, సమగ్ర శిక్ష, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ, ఒంగోలు నగర పాలక సంస్థ, ఆయా శాఖలు అమలు చేస్తున్న సంక్షేమ, అభివద్ధి కార్యక్రమాలపై నిర్వహించిన శకటాల ప్రదర్శన ఆకట్టుకుంది. వేడుకలకు విచ్చేసిన ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు ప్రభుత్వ శకటాల ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు. శకటాల ప్రదర్శనలో వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ, ఎపిఎంఐపి శాఖల ఏర్పాటు చేసిన శకటానికి మొదటి బహుమతి లభించింది. గహ నిర్మాణ శాఖ శకటానికి రెండో బహుమతి, వైద్య, ఆరోగ్య శాఖ శకటానికి తృతీయ బహుమతి లభించింది. ఆయా శాఖల అధికారులకు కలెక్టర్ దినేష్ కుమార్ బహుమతులు అందచేశారు.

సాంస్కృతిక కార్యక్రమాలు అదుర్స్

గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఒంగోలు డ్రీమ్స్ ఉన్నత పాఠశాల, డిడి ట్రైబల్ వెల్ఫేర్, ఆపెక్స్ ఉన్నత పాఠశాల, బండ్లమిట్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సూర్య విద్యా నికేతన్, సాంఘిక సంక్షేమ హాస్టల్స్ విద్యార్థిని, విద్యార్థులచే దేశభక్తి ఉట్టిపడేలా ప్రదర్శించబడిన సాంస్కతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి, సాంస్కతిక కార్యక్రమాల డ్రీమ్స్ ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రదర్శనకు మొదటి బహుమతి, గిరిజన సంక్షేమ విద్యార్థులు ప్రదర్శనకు రెండవ బహుమతి, సుగాలి నృత్యానికి తతీయ బహుమతి లభించింది. సంబందిత విద్యార్థులకు, స్కూల్ యాజమాన్యానికి కలెక్టర్ దినేష్ కూమర్ జ్ఞాపికలను అందచేశారు.

ఆకట్టుకున్న స్టాల్స్

గణతంత్ర దినోత్సవ వేడుకలను సందర్భంగా మెప్మా, జిల్లా గ్రామీణాభివద్ధి సంస్థ, రోడ్లు భవనాలు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, జల వనరులు, అటవీ శాఖ, జిల్లా నీటి యాజ్యమాన్య సంస్థ, లీగల్ మెట్రాలజి, విద్యా శాఖ, ఆర్.డబ్ల్యూ.ఎస్., ప్రణాళిక శాఖ, పరిశ్రమలు, మత్స్య శాఖ, రెవెన్యూ, పశు సంవర్ధక శాఖ, ఒంగోలు నగర పాలక సంస్థ తదితర శాఖలు ఆయా శాఖలు అమలు చేస్తున్న పథకాలు, చేపడుతున్న అభివద్ధి పనులపై ఏర్పాటుచేసిన స్టాల్స్ ఎంతగానో ఆకట్టుకున్నాయి. గణతంత్ర దినోత్సవ వేడుకలకు విచ్చేసిన ప్రజలు, విద్యార్థులు స్టాల్స్ ను ఆసక్తిగా తిలకించారు. విద్యాశాఖ స్టాల్‌కు మొదటి బహుమతి, అటవీ శాఖ స్టాల్‌కు రెండో బహుమతి, జిల్లా నీటి యాజ్యమాన్య సంస్థ స్టాల్‌కు తతీయ బహుమతిని సాధించాయి. సంబంధిత అధికారులకు కలెక్టర్ దినేష్‌కుమార్ జ్ఞాపికలను అందజేశారు.

538 మందికి ప్రశంసాపత్రాలు

జిల్లాలో ప్రభుత్వ శాఖలలో పనిచేసి తమ విధుల పట్ల ఉత్తమ సేవలందించిన 539 మంది ఉద్యోగులకు కలెక్టర్ దినేష్ కుమార్ ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి, శాసనమండలి సభ్యులు పోతుల సునీత, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ విజయకుమార్, ఎస్.పి. మలికా గర్గ్, జాయింట్ కలెక్టర్ కె. శ్రీనివాసులు, మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, అసిస్టెంట్ కలెక్టర్ శౌర్య మన్ పటేల్, జిల్లా రెవెన్యూ అధికారి ఆర్. శ్రీలత, ఒంగోలు ఆర్డీవో వి.విశ్వేశ్వరరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, స్వాతంత్ర్య సమరయోధుల బంధువులు, వివిధ పాఠశాలల విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.



మొదటి బహుమతి సాధించిన వ్యవసాయ శాఖ శకటం



స్టాల్స్‌ను సందర్శిస్తున్న ఎస్‌పి, కలెక్టర్, ఎంపి



కలెక్టర్ ద్వారా ప్రశంసాపత్రాలు అందుకుంటున్న సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, డిఆర్ఓ శ్రీలత, జడ్పీ సిఇఒ జాలిరెడ్డి, హౌసింగ్ పీడీ పేరయ్య, ఎపిఎంఐపి పీడీ రమణ, డిటిసి సుశీల, ట్రాఫిక్ డీఎస్పీ విక్రమ శ్రీనివాసరావు, తహశీల్దార్ మధుసూదన్, డిఆర్‌డిఎ పీడీ, సర్వే రికార్డ్సు ఏడీ

మువ్వన్నెల పతాక రెపరెపలు




బాపట్ల విలియం బూత్ కాలేజీలో జెండా ఆవిష్కరణ

ప్రజాశక్తి - బాపట్ల

స్థానిక కోర్టు ఆవరణలో 75వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్, 6వ అదనపు జిల్లా కోర్టు జడ్జి కెపి బాలాజీ కోర్టు ఆవరణలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి జి వాణీ, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి ఎం పవన్ కుమార్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జి రుక్మిణీ, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి గడ్డం రేణుకలత, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భీమా లీలాకృష్ణ పాల్గొన్నారు.

అద్దంకి : గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక ఎన్టీఆర్ కాలనీ ప్రాథమిక పాఠశాల్లో ఎంఈఓ2 సుధాకరరావు, హెచ్‌ఎం కోట అంజమ్మ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వేమన పద్య శతకం పోటీలు, ఆటల పోటీల్లో ప్రథమ, ద్వితీయ స్థానం కైవసం చేసుకున్న విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పోలీస్ వేష ధారణ వేసిన చిన్నారికి ప్రత్యేక బహుమతి అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయినులు శైలజ, శ్రీదేవి, సీతాదేవి, జీవనజ్యోతి, రోజారాణి, రేణుకాదేవి, సువర్ణలత పాల్గొన్నారు. పట్టణంలోని తహశీల్దారు కార్యాలయం, కోర్టు సముదాయాలు, పోలీస్ స్టేషన్, సామాజిక ఆరోగ్య కేంద్రం, విద్యుత్తు కార్యాలయం, టిడిపి, వైసీపీ కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు.



చెరుకుపల్లిలో జెండా ఆవిష్కరిస్తున్న డిఎల్‌పిఒ శివశంకరావు

చెరుకుపల్లి : 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద డిఎల్పిఓ తాతా శివశంకరరావు జాతీయ జెండా ఆవిష్కరించారు. తహశీల్దారు, ఎంపీడీఓ, సబ్ రిజిస్టర్ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్, విద్యా సంస్థలు, ప్రైవేటు కార్యాలయాల్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు.

పంగులూరు : గణతంత్ర వేడుకల సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఎంపీడీఓ కార్యాలయం వద్ద సూపర్నెంట్ తానికొండ రమేష్ బాబు, జెడ్‌పి ఉన్నత పాఠశాల దగ్గర హెచ్‌ఎం కొపోల్లు రమాదేవి, పంచాయతీ సెక్రెటరీ సునీత జెండా ఎగురవేశారు. తహశీల్దారు, వెలుగు, పిహెచ్‌సి, సచివాలయాలు, ఎంఇఒ కార్యాలయం తదితర ప్రభుత్వ కార్యాలయాల వద్ద జాతీయ జెండాలు ఎగురవేశారు. కార్యక్రమాల్లో ఎంపీపీ తేళ్ల నాగమ్మ, జడ్పిటిసి రాయిని ప్రమీల, పంగులూరు సర్పంచి గుడిపూడి నాగేంద్రమ్మ పాల్గొన్నారు.



కొల్లూరులో పంచాయితీ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు

కొల్లూరు : తహశీల్దారు ఎ శ్రీనివాసరావు, ఎంపీడీఓ ఐ సత్యనారాయణ, కొల్లూరు పంచాయతీ కార్యదర్శి బి మల్లికార్జున్ వారి కార్యాలయాల వద్ద జండా ఆవష్కరణ చేశారు. కార్యక్రమంలో కొల్లూరు సర్పంచ్ రమావత్ విజయ భాయ్, జడ్పిటిసి చొప్పర సుబ్బారావు, ఆర్ఐ శివ త్రివేణి, ఈఓపిఆర్డి సిహెచ్ రవిబాబు పాల్గొన్నారు. స్థానిక జీవీఎస్ఆర్ అండ్ ఎస్ఏఆర్ జూనియర్ కళాశాల్లో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎంపీపీ డాక్టర్



ఇంకొల్లులో చీరాల ప్రిన్సిపల్ జడ్జి రెహానాకు సన్మానం

కనకాల మధుసూధన ప్రసాద్ జండా ఆవిష్కరణ చేసి విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

ఇంకొల్లు రూరల్ : గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదర్శ హైస్కూలు, శ్రీ సాయిరామ విద్యా సంస్థల ఆధ్వర్యంలో వంకాయలపాడు సాయిరామ గురుకుల విద్యాలయంలో జాతీయ జెండాను చీరాల ప్రిన్సిపల్ జడ్జి షేక్ రిహానా ఆవిష్కరించారు. ఎంపిడిఓ ఆర్‌వి రాజ్యలక్ష్మి, తహశీల్దారు ఆర్ బ్రహ్మయ్య, ఎల్ఐసి శాటిలైట్ కార్యాలయం వద్ద మేనేజరు రమేష్‌బాబు, నాగండ్ల యూపి పాఠశాల వద్ద సర్పంచ్ కె పద్మావతి, ఇంకొల్లు రోటరీ గంగవద్ద డాక్టర్ ఘంటా రాజగోపాల్, బాలికోన్నత పాఠశాల వద్ద హెచ్‌ఎం వి ఉదయకుమారి, పోలీసు స్టేషన్ వద్ద ఎస్ఐ షేక్ నాయబ్‌రసూల్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు.



పర్చూరులో జెండా ఆవిష్కరిస్తున్న జడ్జి శాంతి

పర్చూరు : గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి స్వీట్లు పంచిపెట్టారు. స్థానిక కోర్టు భవనముల సముదాయంలో జూనియర్ సివిల్ జడ్జి శాంతి జాతీయ జెండా ఆవిష్కరించారు. తహశీల్దారు సంధ్యశ్రీ, ఎంపిపి మేకా ఆనంద కుమారి, ఎంపిడిఓ ప్రద్యుమ్న కుమార్, ఎంఈఓ వెంకట రామయ్య వారి కార్యాలయాల వద్ద త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి విద్యార్థులకు స్వీట్లు పంచిపెట్టారు. స్థానిక శాతవాహన హైస్కూల్లో కరస్పాండెంట్ తేళ్ల వెంకట రాము, ఆక్స్ఫర్డ్, శారద, ఎస్ఎఫ్ఎస్ పాఠశాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

యద్దనపూడి : మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, సచివాలయాలు, పంచా యతీ కార్యాలయాలు, ప్రభు త్వ పాఠశాల వద్ద గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగుర వేశారు. తహశీల్దారు కె రవి కుమార్, ఎంపిడిఓ కృష్ణ కుమారి జాతీయ జెండా ఆవిష్కరించారు.



రేపల్లెలో జెండా ఆవిష్కరిస్తున్న సర్పంచి కనపర్తి వసుమతి

రేపల్లె : పేటేరు సర్పంచ్ కనపర్తి వసుమతి, వైసిపి గ్రామ ఇన్చార్జి రవికిరణ్ సచివాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రావు నెహ్రూ లక్ష్మి ప్రభాకరరావు, పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వేటపాలెం : జెండా వందనంపై ప్రజల్లో చైతన్యం కల్పించాలని తహశీల్దారు యు అశోకవర్ధన్ అన్నారు. స్థానిక రోటరీ క్లబ్ భవనం వద్ద అధ్యక్షులు బట్ట మోహనరావు, మండల కార్యాలయం వద్ద ఎంఇఓ పురుషోత్తం, ఐసిడిఎస్ కార్యాలయం వద్ద ఏసిడిపిఓ



వేటపాలెంలో జెండా ఆవిష్కరిస్తున్న తహశీల్దారు అశోక్‌వర్ధన్

ఎం సుచిత్ర, రామన్నపేట పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ కందేటి రమణ, పోలీస్ స్టేషన్ వద్ద, ఫిషరీస్ ఎడి కార్యాలయం వద్ద యుడిసి కె జైరాజు, పిహెచ్‌సి వద్ద డాక్టర్ కె బాలరాజు, అక్కయ్యపాలెం, పాపాయిపాలెం పంచాయతీ కార్యాలయం వద్ద స్పెషలాఫీసర్ ఐ కాశీ విశ్వనాథం, పర్ణం పూర్ణ కుమారి, ఎలక్ట్రికల్ రూరల్ ఏఈ కార్యాలయం వద్ద ఎఇ శిరీష, ఎం అరుణ, ఆల్టాస్ స్కూల్ వద్ద చీరాల డిఎస్పి పి ప్రసాదరావు, సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ కళాశాల్లో ప్రిన్సిపల్ ఎం వేణుగోపాలరావు జెండా ఎగరవేశారు.



సంతమాగులూరులో జెండా ఆవిష్కరిస్తున్న ఎంఇఓ

సంతమాగులూరు : గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎంఇఓ వేమవరపు కోటేశ్వరరావు, ఎంపీడీఓ ఎన్ శివరామ ప్రసాద్, సిఐ నరసింహారావు వారి కార్యాలయాల వద్ద జాతీయ జెండా ఆవిష్కరించి మిఠాయిలు పంపిణీ చేశారు.

మేదరమెట్ల : గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలన్నింటి లో జాతీయ జెండా ఎగరవేశారు. కోరిస పాడు ఎంపిడిఓ కార్యాలయం ఎదుట ఎంపీపీ సాదినేని ప్రసన్న కుమారి, ఎంపీడీఓ డి సురేష్ బాబు జెండాను ఎగరవేసారు.



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ట్రస్ట్ ప్రతినిధులు

భట్టిప్రోలు : గణతంత్ర దినోత్సవం సందర్భంగా మువ్వన్నెల జండాలను ఆవిష్కరించారు. మండలంలోని పెసర్లంక జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో సహృదయ సేవా సంస్థ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ పీఠికపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. టిఎం రావు ఉన్నత పాఠశాల్లో ఎన్‌సిసి విద్యార్థులకు తహశీల్దారు దూళిపూడి వెంకటేశ్వరరావు చేతుల మీదగా బహుమతులు అందజేశారు. ఐలవరం జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో ఎన్‌సిసి లెఫ్టినెంట్ కల్నల్ జెండాని ఆవిష్కరించారు. కార్యక్రమంలో పెసర్లంక సర్పంచి వేములపల్లి వెంకటేశ్వరరావు, సిపిఎం నాయకులు ముమ్మనేని నాగేశ్వరరావు, సహృదయ సేవా సంస్థ చైర్మన్ బాబ్జి, హెచ్‌ఎం భాష, సభ్యులు సునీత, పి వెంకటరత్నం పాల్గొన్నారు.

బాపట్ల : గణతంత్ర దినోత్సవ వేడుకలను సాల్వేషన్ ఆర్మీ విలియం బూత్ జూనియర్ కళాశాలలో నిర్వహించారు. కళాశాల కార్యదర్శి మేనేజర్ తమల పాకుల శేఖర్ త్రివర్ణ పతాకాన్ని ఎగుర వేశారు. కార్య క్రమంలో ప్రిన్సిపల్ దాసరి శ్యాం లివింగ్ స్టన్, కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు మాతంగి డేనియల్ రాజు, మందపాటి డేవిడ్ రాజు, జయరావు, మేధా శ్రీనివాసరావు, శరత్ కుమార్, రామలింగేశ్వరరావు, రాజు, నాగరాజు, మోర్ల చిన్న వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

చిన్నగంజాం : స్థానిక ఎంపిడిఓ కార్యాలయం వద్ద ఇంచార్జ్ ఎంపిడిఓ ఎన్ వేణుగోపాలకృష్ణమూర్తి జాతీయ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో కొత్తపాలెం సర్పంచ్ ఎ బ్రహ్మానందరెడ్డి, పిఆర్ ఎఈ దాసు, ఎంఇఓ పాల్గొన్నారు.



జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎంఎల్ఎ బలరాం

చీరాల : స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో జెండా వందనంకు ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి హాజరయ్యారు. కార్యక్రమంలో ఆర్డిఓ సరోజిని, తహశీల్దారు జె ప్రభాకరరావు, చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్లు బొనిగల జైసన్ బాబు, శిఖాకొల్లి రామసుబ్బులు, వైసిపి వాణిజ్య విభాగ జిల్లా అధ్యక్షులు చీమకుర్తి బాలకృష్ణ, బత్తుల అనిల్, కంపా అరుణ్, షేక్ కబీర్, కళ్యాణం విజయ్ ప్రకాష్, చిలుకోటి శ్రీనివాసరావు, వాసిమల్ల వాసు, కట్టా గంగయ్య పాల్గొన్నారు.

కనిపించని జాతీయ జెండా

ప్రజాశక్తి - వేటపాలెం

మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండా రెపరెపలు కనిపించలేదు. దేశమంతా గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహిస్తుంటే మండలంలోని కొన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జెండా ఎగరకపోవడంపై విమర్శలు వచ్చాయి. ఎంఇఓ, హౌసింగ్, వెలుగు, ఎన్‌ఆర్‌ఇజిఎస్, వ్యవసాయ కార్యాలయాలు, వేటపాలెం యూనియన్ బ్యాంక్, ఎస్‌బిఐ కార్యాలయాల్లో జాతీయ జెండా ఎగరలేదు.



వైద్యపరీక్షలు చేస్తున్న డాక్టర్ సాంబశివరావు

వైద్యశిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి - చీరాల

మండలంలోని పిట్టువారిపాలెం గ్రామంలో రైట్ నెట్వర్క్ హాస్పిటల్, ఎన్జిఎస్ఎఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన ఉచిత మెగా వైద్యశిభిరానికి విశేష స్పందన కనిపించింది. క్యాంపులో డాక్టర్ సాంబశివరావు, డాక్టర్ ఎస్‌కె నాగూర్ బాబు, డాక్టర్ సురేష్ వైద్య పరీక్షలు చేశారు. సుమారు 270మందికిపైగా హాజరయ్యారు. వీరికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పిట్టు వెంకటేశ్వర్లు, బుర్ల తిరుపతయ్య, పిట్టు పోతురాజు, చిప్పలపల్లి పోతురాజు నిర్వాహించారు. కార్యక్రమంలో ఎన్జిఎస్ఎఫ్ డైరెక్టర్ వక్కలగడ్డ మల్లికార్జునరావు, యారం మమత, కార్యదర్శి సుమన్ రాజు పాల్గొన్నారు.

ఎపిఎం సుబ్బారావుకు అవార్డు

ప్రజాశక్తి - చీరాల



అవార్డు తీసుకుంటున్న ఎపిఎం

గణతంత్ర దినోత్సవం సదర్భగా వైఎస్అర్, కెపి అధ్వర్యంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎస్ కృష్ణ చేతులు మీదగా ఉత్తమ సేవ ప్రశంస పత్రంను ఎపీఎం జిపి సుబ్బారావు అందు కున్నారు. ఏపీఎం సుబ్బారావు మాట్లా డుతూ తమ మండలానికి మూడు అవార్డులు వచ్చినట్లు తెలిపారు. చాలా సంతోషంగా ఉందని అన్నారు. అవార్డులు రావడానికి సిసిలు, విఓఏలు కలిసి కట్టుగా పని చేయటం వలనే వచ్చిందని తెలిపారు. అయితే సీసీలు కె అనురాధ, లేళ్ళ కుమారి, విఓఎలు, మండలంలోని సిఐఎఫ్, స్త్రీనిధి, ఉన్నతి, గ్రామ సంఘంలో సమావేశాలు, హౌసింగ్ లోన్లు మొదలైన ప్రాజెక్ట్ పనుల్లో ప్రతిభను కనపరచటం వలన అవార్డులు వచ్చినట్లు తెలిపారు.

ఘనంగా 'ఏలూరి' జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

టిడిపి బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు జన్మదినోత్సవ వేడుకలు పర్చూరు నియోజకవర్గ వ్యాప్తంగా ఊరూరా కన్నుల పండుగగా నిర్వహించారు. పేదలకు వైద్య సేవలను చెరువ చేసి భారీ ఎత్తున అన్నదానం చేపట్టారు. అభిమానులు రక్తదానం చేశారు. కేకులు కట్ చేసి పంపిణీ చేశారు. సాంబశివరావు చిత్రపటానికి పాలభిషేకం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఆయురారోగ్యంతో ప్రజాజీవితంలో కొనసాగాలని కోరారు. వృద్ధాశ్రమాల్లో వృద్ధులకు పండ్లు పంపిణీ చేసి అన్నదానం చేశారు. టిడిపి కార్యాలయాలను బెలూన్లు, రంగు రంగుల ఫ్లెక్సీలతో ముస్తాబు చేశారు. పసుపు తోరణాలతో సుందరంగా తీర్చిదిద్దారు. ఈసందర్భంగా ఇసుకదర్శిలోని ఎంఎల్ఎ క్యాంప్ కార్యాలయంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. 480మందికి కంటి పరీక్షలు చేశారు. వీరిలో 290మందికి శస్త్ర చికిత్సలు అవసరమని రిఫర్ చేశారు. వైద్యశిభిరం ప్రారంభానికి ముందు ఎన్టీఆర్, ఏలూరి నాగేశ్వరరావు చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. మార్టూరు పట్టణంలో మోటార్ సైకిల్ భారీ ర్యాలీ నిర్వహించారు. వలపర్లలో కొమ్మి ఫౌండేషన్, టిడిపి ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. బిపి, షుగర్, రక్త, గుండె పరీక్షలు, గ్యాస్ట్రో ఎంట్రాలజీ, ఊపిరితిత్తులుతో పాటు వివిధ రకాల వ్యాధులకు ఉచిత పరీక్షలు చేశారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు.

పర్చూరు : టిడిపి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు జన్మదిన వేడుకలు వైభవంగా నిర్వహించారు. టిడిపి కార్యాలయంలో కేక్ కట్ చేసి, అన్నదానం చేశారు. విభిన్న ప్రతిభావంతుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ర్యాలీ చేశారు.

ఇంకొల్లు రూరల్ : పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు జన్మదిన వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. టిడిపి కార్యాలయంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పావులూరు, ఇడుపులపాడు, భీమవరం, సూదివారిపాలెం, తదితర గ్రామాల్లో జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.



మార్టూరులో..

కారంచేడు : స్థానిక టిడిపి కార్యాలయంలో ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు జన్మదిన వేడుకలు నిర్వహించారు.



కేక్ కట్ చేస్తున్న వేగేశన నరేంద్రవర్మ

కేక్ కట్ చేసి స్వీటు పంచిపెట్టారు. తెలుగు మహిళ ఆధ్వర్యంలో కారంచేడు విశ్వామిత్ర వృద్ధ శరణాలయంలో పండ్లు పంపిణీ చేశారు. అన్నదానం చేశారు.

చిన్నగంజాం : స్థానిక టిడిపి కార్యాలయంలో ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి పంచిపెట్టారు.

యద్దనపూడి : మండలంలోని వివిధ గ్రామాల్లో ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి పంచి పెట్టారు.

బాపట్ల : స్థానిక టిడిపి కార్యాలయంలో టిడిపి బాపట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు జన్మదిన వేడుకలు నిర్వహించారు. భారీ కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.




చీరలు పంపిణీ చేస్తున్న టిడిపి ఇన్‌ఛార్జి నరేంద్రవర్మ

ఇంటింటికీ తెలుగుదేశం

ప్రజాశక్తి బాపట్ల

ఇంటింటికి టిడిపి, మీ మాట - నా బాట కార్యక్రమంలో భాగంగా టిడిపి ఇంచార్జ్ వేగేశన నరేంద్రవర్మ పిట్టలవానిపాలెం మండలం పుచ్చకుర్తివారిపాలెం, వెదుళ్లపల్లి, కొత్తపాలెం గ్రామాల్లో శుక్రవారం నిర్వహించారు. టిడిపి, జనసేన నాయకులతో కలిసి ఉమ్మడి మినీ మేనిఫెస్టోను మహిళలకు వివరించారు. మహిళలకు చీరలు అందజేశారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.



పండ్లు పంపిణీ చేస్తున్న ఎంసి మాజీ ఛైర్మన్ అక్కయ్యచౌదరి

వృద్ధులకు పండ్లు పంపిణీ

ప్రజాశక్తి - కారంచేడు

ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు జన్మదినం సందర్భంగా స్థానిక విశ్వా మిత్రా వృద్ధాశ్రమంలోని వృద్ధులకు టిడిపి నాయకులు యార్లగడ్డ అక్కయ్యా చౌదరి, టిడిపి అధ్యక్షుడు కంభంపాటి నరేంద్ర ఆధ్వర్యంలో పండ్లు, రొట్టెలు శుక్రవారం పంపిణీ చేశారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఆదిలక్ష్మి, వెంకటేష్, విలేఖరి శ్రీను. గద్దె సుబ్బయ్య, కొల్ల భాస్కరరావు, పేర్ని సీతారామ్నజనేయులు, బొడావుల గన్, రామచంద్రరావు, శివ బాబు, తాడిశెట్టి రవి, మస్తాన్ వలి, యార్లగడ్డ ఉదయ భాస్కరరావు, దగ్గుబాటి వెంకన్న, యార్లగడ్డ సాయి పాల్గొన్నారు.

జగన్‌లో ఓటమి భయం

ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి - అద్దంకి

జగన్‌రెడ్డి స్వరం మారుతోందని, గతంలో ఉన్న ధైర్యం, నమ్మకం పూర్తిగా సన్నగిల్లినట్లుగా తాజాగా ఆయన మాటల్ని బట్టి తెలుస్తోందని ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్ అన్నారు. 2021లో అహంకారంతో విర్రవీగిన సిఎం ఒకానొక సందర్భంలో 'నా వెంట్రుక కూడా పీకలేరు' అన్న విషయం ప్రజలు గుర్తించాలని అన్నారు. అదేవ్యక్తి ఇప్పుడు పీకేసినా పర్వాలేదు అంటున్నాడని ఎద్దేవా చేశారు. 2021లో 'నా వెంట్రుక కూడా పీకలేరు' అన్న వ్యక్తే, 2022లో నన్ను నమ్మండి అని ప్రజల్ని వేడుకునే పరిస్థితికి వచ్చాడని, 2023వచ్చేసరికి మరింత దిగజారి 'మిమ్మల్నే నమ్ముకున్నాను' అనే దీనావస్థకు వచ్చాడని అన్నారు. ఇప్పుడు ఏకంగా ప్రజలు ఇక తనను, తన ప్రభుత్వాన్ని నమ్మడంలేదని గ్రహించి, చివరకు 'ఓడిపోయినా పరవాలేదు. సంతోషంగా దిగిపోతాను' అనడం ఆయనలో ఓటమి భయానికి నిదర్శనం అన్నారు. ఓటమి భయంతోనే



మాట్లాడుతున్న ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్

అప్రజాస్వామిక విధానాలకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. జగన్ అక్రమాల వల్లనే జనవరి 5న రావాల్సిన ఓటర్ జాబితా 22న విడుదలైందని అన్నారు. నియోజకవర్గంలో పలు చోట్ల ఓటర్ల జాబితాలో ప్రభుత్వం అనేక అవకతవకలకు, అక్రమాలకు పాల్పడిందనేది వాస్తవం అన్నారు. ఓటమి భయంతో చివరకు దొంగ ఓట్లను, నకిలీ ఓటర్లను నమ్ముకునే దుస్థితికి దిగజారాడన్నారు.

పైపులైన్ల నిర్మాణానికి ఆటంకాలు



పైప్‌లైన్‌కు అడ్డంగా ఇసుక, కంకర గుట్టలు

ప్రజాశక్తి - బాపట్ల

పట్టణంలోని మూలపాలెం జగనన్న కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనకు లబ్ధిదారులు సహకరించాలని మునిసిపల్ డిఈ శ్రీనివాసులు కోరారు. కాలనీలో జరుగుతున్న అభివృద్ధి పనులపై శుక్రవారం ఆయన మాట్లాడారు. పట్టణంలోని నిరుపేదలకు ప్యాడిసన్ పేట, బేతని కాలనీ, మూలపాలెం లే అవుట్లలో నివేశన స్థలాలు అందజేశారు. మూలపాలెం జగనన్న కాలనీకి మంచినీరు అందించేందుకు జలజీవన్ మిషన్ నిధులతో మంచినీటి పైపులైన్ల ఏర్పాట్లను గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షిస్తోంది. అయితే కాలనీలో గృహ నిర్మాణాల కోసం లబ్ధిదారులు చేర్చుకున్న ఇసుక, ఇటుకలు, కంకరు వంటి సామాగ్రి పైపులైన్ల ఏర్పాట్లకు అడ్డంగా ఉండటంతో పైపులైన్లు వేసే పనులకు ఆటంకం ఏర్పడుతోంది. కాలనీలో అంతర్గత రహదారులపై ఉన్న గృహ నిర్మాణ సామాగ్రిని తొలగించాలని పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ లబ్ధిదారులు స్పందించడం లేదని తెలిపారు. గృహ నిర్మాణాలకు చేర్చుకున్న బిల్డింగ్ మెటీరియల్ సత్వరమే తొలగించి త్వరితగతిన పైప్ లైన్ల పనులు పూర్తయ్యే విధంగా సహకరించాలని కోరారు.



డిఈ శ్రీనివాసులు



పర్చూరులో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న మామిడిపాక

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి - పర్చూరు

స్థానిక నేతాజీ వృద్ధాశ్రమంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు జన్మదినం సందర్భంగా టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు మామిడిపాక హరి ప్రసాదు, అధ్యక్షులు కొరగంటి శ్రీహరి ఆర్థిక సహకారంతో ఆశ్రమంలోని వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. 47వ జన్మదిన వేడుకల సందర్భంగా 47కేజీల కేక్ ను కట్ చేసి ఒకరికొకరు పంచుకున్నారు. టిడిపి మండల అధ్యక్షుడు ఎస్‌కె షంషుద్దీన్, దాసరి ఉషారాణి, ఎవి కృష్ణ, ఎస్‌కె బాబు, మామిడిపాక హరి ప్రసాదరావు, చెరుకూరి శ్రీధరు, మానం హరిబాబు, కొండ్రగుంట శివ నాగేశ్వరరావు, పొన్నం శివ, ఎల్ సుమన్, ఎ నరేంద్ర, కొల్లా బుల్లిబాబు, ఎస్ వెంకట సుబ్బారావు, ఎస్‌కె గౌస్, కోడూరి శేష బ్రహ్మాచారి పాల్గొన్నారు. అనంతరం అన్నదానం చేశారు.



కడియం లక్ష్మణరావుకు నివాళి అర్పిస్తున్న వెంకటేష్

మురళికి వెంకటేష్ పరామర్శ

ప్రజాశక్తి - చీరాల

పట్టణంలోని పోలేరమ్మ గుడి సమీపంలో నివాసం నివాసం ఉంటున్న విలేఖరి కడియం మురళి తండ్రి, విశ్రాంత ఆర్టిసి ఉద్యోగి కడియం లక్ష్మణరావు (80) శుక్రవారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైసిపి ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు వారి ఇంటికి వెళ్లి లక్ష్మణరావు మృత దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, కౌన్సిలర్స్ కీర్తి వెంకట్రావు, బత్తుల అనిల్, మాజీ కౌన్సిరల్ బోయిన రాఘవ ఉన్నారు.



నగదు బహుమతి అందజేస్తున్న ట్రస్ట్ ఛైర్మన్ రామ్మోహన్‌రావు

విద్యార్థులకు స్కాలర్‌షిప్పుల పంపిణీ

ప్రజాశక్తి - కారంచేడు

రిపబ్లిక్ డే సందర్భంగా మండలంలోని స్వర్ణ హై స్కూల్లో కేలం రామకోటేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పదోతరగతి విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. ప్రథమ రూ.2500, ద్వితీయ రూ.1500, తృతీయ రూ.వెయ్యి నగదు అందజేశారు. ట్రస్ట్ చైర్మన్ కేలం రామ్మోహన్రావు మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రతి ఏటా ట్రస్టు తరపున మెరిట్ విద్యార్థులకు నగదు బహుమతి అందజేస్తున్నట్లు తెలిపారు. దాతల ప్రోత్సాహాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బాగా చదివి ఉత్తమ మార్కులతో పాఠశాలకు పేరు తేవాలని అన్నారు. కార్యక్రమంలో స్వర్ణ సర్పంచి ఎం మధుసూదనరావు, పూర్వ విద్యార్థులు ఎం వసంతరావు, ఎం సాంబయ్య, టి మల్లికార్జునరావు, పి జగన్ మోహనరావు, ఎం నాగేశ్వరావు, ఎం బోషయ్య పాల్గొన్నారు.



మార్టూరులో బైక్ ర్యాలీ

రైతులను ఆదుకునేందుకు పోరుబాట

ట్రాక్టర్లు, ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీ

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

వ్యవసాయ రంగంలో నెలకొన్న సంక్షోభాలను తొలగించేందుకు, రైతులను ఆదుకునేందుకు డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు అన్ని పంటలకు పెట్టుబడిపై అదనంగా 50 శాతం కలిపి మద్దతు ధర నిర్ణయించాలని కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాయని వినోద్ బాబు డిమాండ్ చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా సంయుక్త కిసాన్ మోర్చా, ట్రేడ్ యూనియన్ ఐక్య వేదిక పిలుపు మేరకు రైతుసంఘం నాయకులు బత్తుల హనుమంతరావు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. గన్నవరం రోడ్డు నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు సాగిన ర్యాలీలో ట్రాక్టర్లు, ద్విచక్రవాహనాలతో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేరళలో ఉన్న మద్దతు ధరను రాష్ట్రంలో అమలు చేయాలని కోరారు. ఉపాధి హామీకి కేంద్ర బడ్జెట్లో రూ.2 లక్షల కోట్లు కేటాయించి ఏడాదికి 200రోజులు పని కల్పించాలని డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్ల



ఇంకొల్లులో రైతు నాయకుల ర్యాలీ

బిగింపును నిలిపివేయాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు వీరవల్లి కృష్ణమూర్తి, ఎనికపాటి రాంబాబు, బొడెంపూడి సూరిబాబు, నాగేశ్వరరావు, శానంపూడి వీరయ్య, నాగబోయిన సాంబయ్య పాల్గొన్నారు.

ఇంకొల్లు రూరల్: సంయుక్త కిసాన్ మోర్చా కేంద్ర కమిటీ పిలుపు మేరకు రైతులు ర్యాలీ నిర్వహించారు. ఆదర్శ హైస్కూలు నుండి ట్రాక్టర్లు, మోటారు సైకిళ్లతో శుక్రవారం ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా నాయకులు కందిమళ్ళ రామకోటేశ్వరరావు మాట్లాడారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బొగ్గరపు శంకర్, ఆన్నెం ఆదెయ్య, మద్దినేని గోపి, వెంకన్న, మాదాల అంజయ్య, అనిల్, కిషోర్, శివయ్య, నాగయ్య పాల్గొన్నారు.

షర్మిలకు ఘన స్వాగతం

ప్రజాశక్తి-మద్దిపాడు

ఏపిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల శుక్రవారం రాత్రి జిల్లాకు చేరుకున్నారు. మద్దిపాడు వద్ద షర్మిలకు పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సైదా, జిల్లా అధ్యక్షుడు ఈదా సుధాకర్‌రెడ్డి ఘన స్వాగతం పలికారు. శుక్రవారం రాత్రి మద్దిపాడు వద్ద ఉన్న ఓ ప్రైవేటు అతిథి గహంలో ఆమె బస చేశారు. శనివారం ఒంగోలులో జరిగే కార్యక్రమాల్లో ఆమె పాల్గొంటారు.



మద్దిపాడు చేరుకున్న షర్మిల



మాట్లాడుతున్న ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి

పోరాడి గెలిచిన అంగన్‌వాడీలు

ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి

ప్రజాశక్తి-కొల్లూరు

అంగన్వాడీలందరూ ఒకే మాటపై ఉండి.. పోరాడి విజయం సాధించుకున్నారని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి అన్నారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 42 రోజులు నిర్బంధాలను ఎదుర్కొని ప్రభు త్వంపై పోరాడి తమ డిమాండ్లను సాధించుకున్న సందర్భంగా స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో శుక్రవారం విజయోత్సవ సభ నిర్వహించారు. సభకు అనంతవరం సెక్టర్ లీడర్ కాశి విశాలాక్షి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా రమాదేవి మాట్లాడుతూ అంగన్వాడీలు వెనుకడుగు వేయకుండా రాష్ట్రమంతా ఒకే తాటిపై ఉండడం వల్ల టీచర్స్‌కి 60 నుండి 62 సంవత్సరాలకి సర్వీస్ పెరిగిందన్నారు. సమ్మె చేసిన 42 రోజులు వేతనం ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు టి.కష్ణమోహన్ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అమతలూరు సెక్టర్ గౌరు అధ్యక్షులు బి అగస్టీన్, కొల్లూరు మండల యూనియన్ నాయకులు బి సుబ్బారావు, సిపిఎం నాయకులు కృపానందం పాల్గొన్నారు.

మళ్లీ జగనే ముఖ్యమంత్రి



ప్రచారంలో బూచేపల్లి కుటుంబం

ప్రజాశక్తి-తాళ్లూరు

వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో జగనే ముఖ్యమంత్రి అవుతారని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, వైసిపి దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక మండలంలోని రజానగరం గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ముందుగా గుంటి గంగమ్మ తల్లి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రజానగరంలో జరిగిన ప్రచార కార్యక్రమంలో బూచేపల్లి మాట్లాడుతూ రాష్ట్రంలో సుభిక్షంగా ఉండాలంటే వైసీపీ గెలిపించాలన్నారు. తమ మీద ఎంతో నమ్మకం ఉంచి జగన్‌మోహన్‌రెడ్డి తన తల్లికి జిల్లాపరిషత్ చైర్మన్‌తో పాటు తనకు ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వడం పట్ల జీవితాంతం రుణపడి ఉంటామన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు తూము సుబ్బారెడ్డి, మాజీ ఎంపీపీలు పోశం మధుసూదన్‌రెడ్డి, రామిరెడ్డి, గోళ్లపాటి మోషే, వైసీపీ సంయుక్త కార్యదర్శి ఐవీ సుబ్బారెడ్డి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు మారం ఇంద్రసేనారెడ్డి, మండల వైఎస్ ఎంపిపి ఇడమకంటి వెంకటేశ్వరరెడ్డి, ఆ గ్రామ సర్పంచ్ వలి, సహకార సంఘం అధ్యక్షుడు కుమ్మిత జయరామిరెడ్డి, యాడికి ఎలమందారెడ్డి, మండల జెసిఎస్ కన్వీనర్ యాడికి శ్రీనివాసరెడ్డి, సర్పంచులు ఎం బ్రహ్మారెడ్డి, కోట వెంకటరామిరెడ్డి, ఇమ్మానుయేలు, చార్లెస్‌సర్జన్, వైస్ సర్పంచి పులి ప్రసాదరెడ్డి, శ్రీనివాసులు, రామకృష్ణ పాల్గొన్నారు.

రజానగరంలో 'బూచేపల్లి' ప్రచారం



వైఎస్ఆర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

కమిషనర్లు బదిలీ

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్, బాపట్ల

ప్రకాశం, బాపట్ల జిల్లాలోని ఒంగోలు కార్పొరేషన్‌తో పాటు మున్సిపాలిటీల్లో కమిషనర్లు శుక్రవారం బదిలీ అయ్యారు. ఒంగోలు నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావును విజయవాడ సమీపంలోని వైఎస్ఆర్ తాడిగడప మున్సిపల్ కమిషనర్‌గా బదిలీ చేశారు. ఇక్కడ నూతన కమిషనర్‌గా ఎం.జశ్వంతరావును నియమించారు. జశ్వంతరావు ప్రస్తుతం తెనాలి మున్సిపల్ కమిషనర్‌గా పని చేస్తున్నారు. గిద్దలూరు నగర పంచాయతీ కమిషనర్ వై.రామకృష్ణయ్య వైయస్సార్ జిల్లా యర్రగుంట్ల నగర పంచాయతీకి బదిలీ కాగా, తిరుపతి జిల్లా, నాయుడు పేట మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తున్న వి.శ్రీనివాసరావును గిద్దలూరుకు బదిలీ చేశారు.

– బాపట్ల మున్సిపల్ కమిషనర్‌గా కె.రామచంద్రారెడ్డి రానున్నారు. ప్రస్తుత కమిషనర్ భానుప్రతాప్ బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వైస్ చైర్మన్‌గా నియమితులయ్యారు. రేపల్లె కమిషనర్‌గా టి.రాం భూపాల్‌రెడ్డి, చీరాల కమిషనర్‌గా బి.విజయ సారథి బదిలీపై రానున్నారు.



